దేశిసారస్వతంలో మీగడతరగలు శృంగార గేయాలు!!

ఈ జానపద సారస్వతంలో శృంగార సాహితీది ఒక తరహా! ఈ శృంగార రచనలలో ప్రేమీ ప్రేమికులమధ్య జరిగే మహదానందాన్ని, వారి ప్రేమైక జీవితాదర్శాలనూ కళ్ళకు కట్టినట్లు వినిపింప చేస్తాయి. వినండి మచ్చుకు - ప్రియురాడితో అంటూంది ప్రియురాలు:

"ఒకరికీ చేతులిచ్చావ్
ఒకరికీ కాళ్లూ యిచ్చావ్
ఒకరిని చేతాబట్టీ
కూకున్నానోయ్—బావా!
కూకున్నానోయ్!!

ప్రియురాలు ఈ విధంగా అనడం విన్నాడు ప్రియుడు. ప్రశ్నించకుండా ఎలా గుండగలడు ప్రేమైకసామ్రాజ్యాధిపత్యం సల్పుతూన్న ఆతడి హృదయం:

"ఎవరికీ చేతూ లిచ్చావ్?
ఎవరికీ కాళ్ళానిచ్చావ్??
ఎవరినీ చేతాబట్టీ
కూకున్నావే-పిల్లా?
కూకున్నావే!!

అంటూ, కోపం బుసలుకొట్టగా, అనుమానం పెనుభూతమై-భయంగొల్పగా ఆక్రోశంతో అడుగుతాడు:

ఆ సమయంలో చిలిపితనాలకు చీర కట్టిన, సరసాలకు వారసత్వం వహించిన ప్రియురాలు:

"గాజులకీ చేతూ లిచ్చావ్
కడియాలకీ కాళ్ళానిచ్చావ్
ఘల్లుమ్మన్నే చేతాబట్టీ
కూకున్నానోయ్-బావా!
కూకున్నానోయ్!!

అని ప్రియుడిని నవ్వించి నవ్వించి, ప్రేమతో ముంచెత్తి ముగ్ధుడిని చేస్తుంది. ఈ పాట ఎంత ముచ్చటగొల్పతూందంటారు? అలాటి నాయికా నాయకుల సద్భావ సంభావనల రూపంలో జరిగే పాటలు లక్షోపలక్షలు.

ఇటువంటి ముచ్చటగొలిపే గేయాలనే-ఈ తరహా శృంగార గేయాలనే చూసి-మన పూర్వులలో కొంతమంది పెద్దలు అంటకుండా, ముట్టకుండా - మడికట్టుకు - దడికట్టుకు - కూర్చున్నారు!!

కూలిపని చేసుకొనే పల్లెజనాళి జీవితమే ఒక విచిత్రమైనది. చిలిపితనం, కొంటెతనంతోపాటు రసానుభూతి కూడా గోచరిస్తుంది వారి భావాలలో - భావాల్లో - ప్రవర్తనలో - కులుకుల్లో, పలుకుల్లో.

"సరసాలతో ఆడుకోవడం వారికే తెలుసు, పదాలను పలుకరించడం వారికే తెలుసు-దేవతలను పాలిమేరలలోనే ఊహాలోకాలు పెట్టి పొమ్మనగలరు. నవెట్టి ఊరేగించగలరు - ఆకాశం చుల్లో విహరించగలరు-ఎన్నోకలలు కనగలరు, ఆడగలరు - ఆడించగలరు.

"పల్లెపల్లెంతా వారి దృష్టిలో ఒక కుటుంబం - అందుకే మావయ్యా, అప్పా, బాబా, తాతా వరుసలలోనే కాని ఒకరి నొకరు పిలుచుకోరు"

పల్లెలోనే వుంటూంది గంగి! ఆ పల్లెలోనివాడే గంగడు - గంగడుకు పెళ్ళికాలేదు. గంగి పెళ్లితతంతు కుయింకా రానేలేదు!

గంగడు ఏ పుల్లలో గొడ్డలెత్తి కొట్టుకొని గంజికి డబ్బులు తెచ్చుకోవాలి ఏ తోటవారనో ఏరుకుంటేనేగాని గంగికి గంటలు దొర్లవు!!

అలాంటిగంగి-నింగిలోనిక్కి చూసే చుక్కలాగుంటుంది - చక్కనిచుక్క, చీర సింగారిస్తే తూరీగరెక్క! ఏం లాభం? తన అందాన్ని అద్దంలోకూడా తొంగి చూసుకొనేపాటి అదృష్టం కూడా నోచుకోలేదు గంగి! నింగినే గొడుగుగా చేసుకొని, భూమినే తల్లిగా నోచుకున్న గంగికి-చెట్లూ, చామలూ బంధువులుగా యెంచుకొనే గంగికి అద్దం ఎక్కడిది -

అలాటి గంగి చంకన పేడబూసి తట్టపెట్టుకుని పెద్ద చెరువుప్రక్క పుల్లలు ఏరుకుందుకని బయలుదేరి వెళ్ళింది.

ఓచోట తట్టపెట్టి పుల్లలు ఏరుకుంటూంది గంగి! అంత క్రితమే అక్కడ ఆటలాడు కుంటున్నారు కొంతమంది యువకులు- వారి కంట పడింది గంగి! ఇంక చెప్పేదేముంది. చిలిపితనాలకు జామార్లు కట్టుకొన్న వారు వీరేకదూ!

"కాటుకెట్టిందిరా పిల్లా చూడమనీ
ఏలోడాముకులాడి!
కమలాలెట్టిందిరా పిల్లా చూడమనీ
ఏలోడాముకులాడి!
పూలూ పెట్టిందిరా పిల్లా చూడమనీ
ఏలోడాముకులాడి"—

అంటూ గంగి పెట్టుకున్న పూలనూ, కంటి కాటుకనూ, చెవుల కమలాలనూ వర్ణించి-కవ్వించడం మొదలుపెట్టారు. అయినా అంతి పట్టించుకోలేదు గంగి. తన పని ముగించుకొని అక్కడ దేరుకున్న పుల్లలు గూటికి చేరేసి, కొడవలి తీసుకొని యేటవతల దూడల కోసం గడ్డి పరకలకని వెళ్ళింది. అక్కడ కొంతమంది పయిల కుర్రవాళ్ళు దూడలను మేపుకుంటూ ఆడుకుంటున్నారు. గంగి వంగుని గడ్డి కోసుకుంటూంది. అంతలో పెదకాపు వచ్చాడు - పచ్చగడ్డిలో పచ్చగా కనుపించింది గంగి.

"పచ్చగడ్డి కోసేటి
పచ్చని పిల్లా!
పమిటిచెంగు జారంజే
పలుచని పిల్లా?!"—

అంటూ పాట మొదలుపెట్టాడు పెద్దకాపు.

చెవులో కితకితలు పలికింది ఆ పాట గంగికి! 'ద్వేషం ఎరుగని గంగి చిరునవ్వుతోనే 'పెదకాపుగారికి అంతా యేళాళోళం' అని తన కోత చాలించుకొని రేవుకద్దకు వచ్చింది. అప్పటికే చాలా పొద్దెక్కింది. పొడవమామ అరతలి గట్టున పడవని నిలుపుకొని వున్నాడు. చూసింది గంగి. జాలారన్నను (చేపలుపట్టే జాలరి) పిలుస్తూంది చూడండి- ఎంత ఆవేశపూరితంగా వుందో ఈ పాట:

ఓ ఓ ఓ ఓ జాలారన్నా
ఏరుదాటెయ్యరా ,,
పడవ దాటెయ్యరా ,,
వడ్డునకు జేర్చరా ,,
గోదారీ గాలిరా ,,
గోలపెట్టుకొస్తూంది ,,
ఏటవతల మా యిల్లు ,,
ఎప్పుడెళ్ళి జేరుతానో ,,
సీకటడిపోతూందీ ,,
వొంటరిగా వున్నాను ,,
మళ్ళీ వచ్చినపుడు జాలారన్నా
మంచిగ మాటాడ్తాను ,,
ఓ ఓ ఓ ఓ జాలారన్నా
ఎలాగైనే ఏరు దాటింది. గంగి కి ఇంటికి వెళ్ళేప్పటికే దీపాలుకూడా పెట్టారు-చాలా విసుకుగావుంది గంగికి! చూడొస్తే ఎండలు ఎక్కువగా వున్నాయి. దూడలకా గడ్డిపరకలు దొరక్క ఎండిపోతున్నాయి-సహించలేక-ప్రక్క పిల్లల నందర్శీ జేర్చింది.

గంగన్న పంటలు పండించుకుంటూ చేలంపట తిరుగుతున్నాడు-చాలాకష్టపడుతున్నాడు-వర్షాలు లేవు-ఏనాడు వర్షం కురుస్తుందాఅని ఎదురు చూస్తున్నాడు గంగడు - అది గ్రహించింది గంగి.

వర్షాలు కురవాలంటే - వానదేముని కొలువాలని వాళ్ళ ముసలమ్మ చెప్పగా వింది-వెంటనే ఓ చిన్న దీపం వెలిగించింది-చుట్టూచేరి "వానదేముడు" పాట మొదలుపెట్టింది.

"మొర్రో మొర్రో వానదేముడా
మమ్మింకా దయచూసి
మా వాడకే రావ
మొర్రో మొర్రో వానదేముడా
ఏరుగులాంటి మాళ్ళు
ఎత్తులాడి పోయారు
....
ఈనుచున్న చేలన్నీ
ఎండిపోవుచున్నాయి.
పండుచున్న చేలన్నీ
పండువారి పోయాయి
దుక్కిటెద్దు లన్నియు
తూలిపోవు చున్నాయి...."

అప్పుడే గంగన్న గంజిత్రాగి మారు ముంగిట చుట్ట అంటించుకు కూర్చున్నాడు. గంగి పాడిన ఈ పాట తన కెంతో బాదతీర్చినట్లుగా నవ్వుకున్నాడు.

ఆ నవ్వులోనే గంగి రూపం తన కళ్ళ ముందు ఎంతో అందంగాకనుపించింది. అలా ఏదో ఆలాచిస్తూనే నిద్రలో మునిగిపోయాడు గంగడు.

చూరువార కోడికూచింది-గంగడు లేచాడు! చేతితో గుణపం అందుకుని మట్టిచెల్లు విరుస్తూన్నాడు - ఊతంగా తనలోతాను:

"ఎన్నాళ్ళు పొటుపడ్డ
ఈ గుణపమే మిగులు!
ఈ రెక్కలే మిగులు!!
గంజిమంత వంచిచూడ
గంజిచుక్కకే కరువు"

ఈపాట ఆఖరి కునుకులో వున్న గంగికి వినపడింది-ఒళ్ళు విరుచుకుని లేచింది గంగి! బైటకు వచ్చింది-గంగన్న బావ కష్టపడుతున్నాడు-గంగి మనస్సు ఉస్సురుమంది - గంగన్నకు సాయపడింది.

రాను రాను గంగీ, గంగడూ మధ్య అన్యోన్యం ఎక్కువయింది. గంగిని చూస్తేగాని గంగడు. గంగడిని చూస్తేగాని గంగి వుండలేకపోతున్నారు. ఒకరోజున గంగడు ప్రక్క మామిడితోపులోవున్నాడు - పనికట్టుకుని వెళ్లింది-అలా అక్కడ ఎంతోసేపు గంగన్న బావ ఒడిలో ఆడుకుంది - వెళ్లిపోజామనిలేచింది గంగి-చూశాడు గంగడు:

ఎల్లొస్తనోయ్ బావ
మళ్లొస్తానోయ్!
వళ్లొస్తనోయ్ బావ
ఎల్లొస్తానోయ్!
కళ్లు తెరనే తలకి
కళ్లెదుట వుంటాను!
వళ్లు యిరిసేతలకి
వళ్లోన యుంటాను!
సుళ్లుతిరిగొస్తాను,
గళ్లు కదిలొస్తాను! ॥ఎ॥
సక్కని తురాయిక్రింద
సుక్కలాంటి రాయిమీద,
ముక్కుతూ, మూలుగుతూ
ముడుచుకొని తొంగేవు!!
మునిసినా, తలచినా
ముంగలే వుంటాను!
ఎల్లొస్తానోయ్ బావ
మళ్లొస్తానోయ్!
వళ్లొస్తనోయ్ బావ
ఎల్లొస్తనోయ్!!

మా తోటలో వసంతం

కొండపల్లి కోటేశ్వరమ్మ

వసంత కాలము వచ్చెను
వనలక్ష్మి కందాలు తెచ్చెను
వరునికి ధరభాగ హెచ్చెను
వధువు తండ్రి కృంగ జొచ్చెనూ . ॥వా॥

మా నాన్న లేమికి చాల వగచెను
మా అక్క పెండ్లిని మాన దలచెను
మా ప్రక్కింటి యువకుడది చూచెను
మది కరిగి మా ఇంటి కొచ్చెనూ . ॥వా॥

మంచి కోరేవారు మెచ్చగ
మా అక్కకు వరుడు వచ్చెగ
మా నాన్న మోమెంతో విచ్చెగ
మా ఇంటవేడుకలు హెచ్చెగా .. ॥వా॥

కళ్యాణ పందిరి పచ్చన
కాంత కాలి అందె ఘల్లన
కట్టు మడుగు గుండె ఝల్లన
కట్టి మాంగళ్యము మెల్లనా .. ॥వా॥

మామిడి చిగురుతో యెర్రన
మా దొడ్డిలో వేప తెల్లన
మా ఇంటిలో విందు తియ్యన
మా తోటలో గాలి చల్లనా . ॥వా॥

మా తోట వెన్నెల వెలుగులో
మా బావ గలగల నవ్వులో
మా అక్క పొడిన స్వరములో
మధు వొలికె కోవెల గొంతులో ॥వా॥

మా అక్క జడలోని చెండులో
మల్లెలు విరచెడి రీతిలో
మా బావ కన్నుల కాంతిలో
మా అక్క మెరశెను తోటలో ॥వా॥



100 మంచాలుగల బెల్లంపల్లి కాలరీ ఆసుపత్రి

అక్షర తూణీరం

1909 నుండి నేటివరకూ నిరంతరాయంగా ఉత్తర కవితాధారలను వెలయిస్తున్న పెయింట్-జాన్ పెర్సే, "బృహత్కావ్య" (ఎపిక్) కర్తగా సుప్రసిద్ధుడు. ప్రధకు ప్రపంచ యుద్ధానికి ముందువాళ్ళిలో, ఫ్రెంచి సాహితీపరులు నిస్పృహాబాలై, ప్రపంచాన్ని వ్యర్థపదార్థంగా, జీవితాన్ని నిరర్థకభారంగా ఎంచేవారుకారు. దృశ్యమాన ప్రపంచరహస్యాన్ని, వారికి ప్రగాఢమైన ఆహ్లాదమేగాని, ప్రచండమైన నిరాదరణభావంఉండేదికాదు. జీవయాత్రా సౌందర్యమాధుర్యాలను మహోత్సాహ పారవశ్యంతో కావ్యాలు కీర్తించేవి. పెర్సే కవిత్వంమీద ఈనాటికీ ఆనాటి ముద్ర తొలగలేదు.

పెయింట్ - లెగర్ లెగర్ అనే మారుపేరుతో పెర్సే 'ఎలాగ్స్' అనే కావ్యసంపుటిని వెలువరించాడు. పశ్చిమఇండీస్ దీవులలో ఒక ఫ్రెంచ్ వాడిలోబలో గడిపిన తన బాల్య కౌమారాలను పునస్మరించుకొంటూ, ప్రతి వస్తువులోనూ ఏదో చక్కటి చిక్కటి వింతను కనుగొంటూ, ప్రపంచాన్ని అద్భుత పూర్ణదృష్టితో చూసే శిశు మనస్సు ఈ కావ్యసంపుటిలో కనిపిస్తుంది. పశుపక్ష్యాదులు, గిరులు, ఝరులు, పూలు పొలాలు - అన్నీ కలిసి ఒక మహా మాధ్యాత్మదృశ్య సంపుటిగా, వెలుగుల జేడుకిగా కనిపిస్తుంది. కాని, ఏదో అపురూపమైన స్వర్గ సౌఖ్యం దూరమైపోయిందనే బాధకూడా, అంతర్లీనంగా ప్రవహిస్తుంది. ఈ బాధ అతిశయించినందుచేతనే, 'ఇమేజెస్ అ క్రూసో' అనే మరో కావ్యసంపుటిఅవతరించింది.

రాబిన్సన్ క్రూసో విధ స్వవ్యాప్తమే, ఒంటరితీవి గడ్డలో ఎన్నో అపూర్వ సుందరదృశ్యాలను చూచిన క్రూసో, స్వదేశం తిరిగివచ్చాక కొంతకాలానికి, మునుపటి మహితానుభవ సౌన్దర్యాన్ని కోల్పోతాడు. దీనినుంచి వెంట తెచ్చుకున్న విల్లు, మేకతోలు, గొడుగు వెందలైన వస్తువులలో కూడ ఈ క్షైణ్యం పొడచూపుతుంది. నగర జీవన కిల్మషం అంటుకొంటుంది. వాగరికత, ఉద్ధరించకపోగా, ఉన్న మంచినికూడా చంపివేస్తుంది.

పెర్సేకవితలోని పాత్రులు ఇవే: స్వర్గతుల్యమైన సుదూరమైన లోకం గురించి తియ్యనిజ్ఞాపకాలు ఒక పాయ; ఆ లోకంనుంచి దూరమై, పది మందిలో గూడ ప్రవాసి అనుభవించే శోకం ఇంకో పాయ. ఈ ఉభయ ధోరణులను పెర్సే 1924 లో రాసిన 'అనాబాస్' స్ఫుటతరం చేస్తుంది. ప్రపంచాన్ని ఒక శిశు నిర్మలదృష్టితో చూడటంపోయి, అనుభవదాహంతో దానిని లోగొనే ఒక మహావిజేత దృష్టితో చూడటం మొదలైంది. ఆ విజేత కావ్యనాయకుడే గాక, కవికూడ అయినందుచేత ఓడిపోయిన దేశాలలో కాసవాలను అవలపరచి, నగరాలను కట్టి, ఆచార వ్యవహారాలను సంఘటిత పరచడం తోటి తృప్తిచెందడు. తృష్ణ తప్ప, తుష్టిలేదు. కృషి తప్ప, విశ్రాంతి కూడదు ఒక శిఖరం దాటితే, మరో శిఖరం. మరోశిఖరం ఎక్కడికి? ఎందుకు? జవాబు లేదు. కాని ఈ కావ్యమంతటా కనిపించే జీవి మంగళధృతాల్లాంటి కావు. రక్తపాతం, హాయహేమలు. విధ్వంసనం, జనాగ్రోశాలు. కనుకనే దీనికి విషాదచ్ఛాయ మెండుగా అలముకొన్నది. మానవుడికి బాధావిముక్తి లేదా? ప్రపంచాన్ని ధ్వంసించవలసిందేనా? ప్రపంచం కంఠక్షణీయమే కావచ్చుగాక, కాని అది ఈ యుగయాతనిపాల్జాక తప్పదు. మానవ సృష్టి శాశ్వతం కాదు, మానవులపురోమార్గం పతనాభ్యుదయాలతో వుంది. లంకెపడి ఉచ్చదశ నందుకొంటుందో లేదోగాని, ఇంతలో అధోగతి ప్రారంభమౌతుంది. బలప్రయోగం చరిత్రను ముందు వెనుకలకు, కిందు మీదులకు తోస్తుంది. చరిత్ర బండిచక్రాలకు బలప్రయోగం కందెనవంటిది. క్లుప్తంగా 'అనాబాసిస్' చాటే తత్త్వసారం ఇది.

రమణారెడ్డి

'అనాబాసిస్' కాసిన తత్త్వోక్తి, పెర్సే తిరిగి పాడినపాటే పాడుకున్నాడనవచ్చును. కాని, తొట్టతొలి కావ్యసంపుటులలోవలె, కొత్తిధోరణి బృహత్కావ్య సంబంధికాదు, ఆత్మాశ్రయ కావ్యసంబంధి దూరతీరాలనుండి వేరే లోకం కాని లోకంలో ప్రవాసియై, రుచిని వ్యవ అనుభవాలతో తృప్తిచెందక, పారిపోయిన పసిడి కలలు గురించి విలాప ధోరణిలో, 'ఎక్సైల్స్' 'పొయిమెఅలెక్సాండ్రా'వంటి కావ్య సంపుటులు ప్రకటించాడు. 1940 లో ఫ్రాన్సుదేశంనుండి నిజంగా దూరమై ప్రవాసక్లేశ మనుభవించడం, మొదటిదానికి పూర్వరంగంగా ఉపకరించింది. ఇటీవలరాసినవాటిలో, సరళాలీక్షజీవితంపట్ల దుర్భరమైన అసహ్యాంధ్వనిస్తుంది. ఈ ఎడారినిదాటి, మరో సంస్కృతుల క్షేత్రానికి ప్రయాణంచేయవలెనన్నదే ఉత్సుకత ఫలితంగా, అమెరికా ఖండంపైపు దృష్టి మళ్లుతుంది. 15, 16 శతాబ్దులలో స్పెయిన్నుండి, పోర్చుగల్నుండి బయల్దేరిన, కత్తితో, అమెరికా ఖండం దక్షిణ భాగం చెరగిన బాళ్ళ దృష్టినుంచీ వృక్షశాస్త్రజ్ఞుని, కళాకారుని, తాత్త్వికుని విభిన్న దృక్పథాలనుండి కూడా, అమెరికాను వర్ణించబూనాడు.

పెర్సే శైలి, ఉదాత్తవిషయ వర్ణనతోటి, అల్పానల్ప విషయ సంపన్నతతోటి, బృహత్కావ్య ధోరణికి తగినటువంటిది. వాడుకలోలేని మాటలు, అపురూపమైన మాటలు, సుదీర్ఘ పద సముచ్చయాలు - ఇవన్నీ ఆ ధోరణికి కావలసిన సంగతులే. వస్తువులు, వ్యక్తులు, సంఘటనలు, సహస్ర సంఖ్యలో, సూక్ష్మాంశాలు సహితంగా వర్ణించక తప్పదు. అందుచేతనే ఇట్టి బృహత్కావ్యానికి విశ్వవ్యాప్తత సిద్ధిస్తుందని, ఈ గుణమే పెర్సేబృహత్కావ్యాల ప్రముఖ లక్షణమని విమర్శకులన్నారు. ఒకానొక కవి - వ్యక్తియొక్క స్వీయ బుద్ధి జనితమనిపించకుండా, వర్తమాన లోకాంతర్భాగమనిపించేటట్టిబటువూ, దిటువూ, కావ్యానికి అబ్బరకలెనంటే, ఈ విపులవర్ణనలు అవసరమన్నారు.

తాను కోరే పద్ధతిగురించి, దాని ప్రయోజనంగురించి, పెర్సేయే ఈ విధంగా వ్యాఖ్యానించారు: "తన కాలపుజనులు నడిచే రాజబాటపై కవి కూడుమనతో వస్తున్నాడు, మనశాలపు బాట వెంటబడే నడుస్తూ, ఈ పెరుగాడ్పు వీచే దిక్కుగానే నడుస్తూ, మనలో అతని ప్రత్యేక భృతి: జటిల సరళీకరణ సరళీకరణమనరించడం. హృదయకాంతిలో తనలో కలిగిన సమాధానాలను మన కందిస్తుంటం...."

మానవాళి ఎదుర్కొంటున్న విపత్కర సమస్యలకు పూరణలు లేవనే పెర్సే అభిప్రాయం కాని, వానిని గురించి కొమ్ములు బాదుకొని, దుమ్ము పూసుకొని, కన్నీటి సెలయేళ్లు పారించి, ఏడ్పులు నుడిగాడ్పులు ఎగయిచేటి దౌర్బల్యం మాకు, నిశ్చల నాంధీర్యంతో ప్రశ్నయాన్ని మార్చాలే తాత్త్విక ప్రశాంతి అతనిబోత్తు. అందుచేతనే, లోకపు అందచందాలు గురించి గానంచేసే అతనికవనం, మరింతవిషాద రూపిణి కాగలుగుతుంది. కాల ప్రవాహానికి అడ్డుగా పెర్సే కట్టిన ఒకేఅనకట్ట సృజనద్వారా అమరత్వ సాధన! విదియజాబిలికిశిఖరంటేఎతేతన్నటిది, ఎంత ఆర్థాయుష్మగలది, ఈ పెర్సే ఆశ! ('ఎకానామిస్ట్' పత్రికలో ఆంథోనీ హాగ్లీ' వ్యాసం ఆధారంగా)

భూమి పై పొరకు సంబంధించిన రహస్యాలు

అంతర్జాతీయ భూభౌతిక పరిశోధనల్లో భూమిచుట్టూ 2,900 కిలోమీటర్ల మందంలోఉన్న పై పొరకు సంబంధించినవి అతి ముఖ్యమైనవి

భూమియొక్క 'సియాలిక్' మండలంగ్రానైటు, గ్నిసిక్, సెడిమెంటరీ రాళ్ళతో కూడివుంటుంది. భూమియొక్క సగటు విశిష్ట గురుత్వం 5.5 తో పోల్చినట్లయితే దీని విశిష్ట గురుత్వము 2.8 మాత్రమే. ఖండాలు ఉన్న ప్రాంతాల్లో భూమి పై పొర మందం 35 మొదలుకొని 40 కిలోమీటర్లవరకు ఉంటుంది. చాలాకొద్ది చోట్ల60కిలోమీటర్లుఉంటుంది. సముద్రాల క్రింద భూమి పై పొర మందం సరీ తక్కువగా ఉంటుంది.

భూమిపై పొర 98 శాతం ప్రాణవాయువు తో కూడి ఉంటుందనీ, తక్కిన మూల పదార్థాలన్నీ కలసి 2 శాతం మాత్రమేనని తేలుసుకోవటం చాలా ఆసక్తిదాయకంగా ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే అది ఇతర మూలపదార్థాలు యిమిడిఉన్న ఆక్సజనీ కృతమైనపొర లోతుకు పోతున్నకొద్దీ ప్రాణవాయువు మొత్తం తగ్గిపోతూ ఉంటుంది.

భూమియొక్క క్రింది పొరల్లోతాపమానం (వెచ్చదనం శమం) అన్నిచోట్ల ఒకేవిధం ఉండదు. ఉదాహరణకు, ఉక్రెయిన్లాంటి స్థటిక ప్రాంతంలో భూమి లోపలికి పోతున్నకొద్దీ ఒక్కొక్క కిలోమీటరుకు 8.8డిగ్రీలచొప్పునతాపమానంహెచ్చుతుంది. ఈ పొరక్రింద తాపమానం 250 సెంటిగ్రేడు డిగ్రీలు ఉంటుంది. అగ్నిపర్వత మయమైన కార్పాతియన్ ప్రాంతంలో ఒక్కొక్క కిలోమీటర్ లోనికి పోతున్నకొద్ది 35 డిగ్రీల చొప్పున తాపమానం పెరుగుతుంది. ఈ ప్రాంతాల్లో పొరక్రింద తాపమానం 1,200 డిగ్రీలు ఉంటుంది

విజ్ఞాన శాస్త్రవేత్తలు నేడు విసోటోపులను వినియోగించి సౌరకూటమి యొక్క- భూమియొక్క వయసును 500 - 600 కోట్ల సంవత్సరాల మధ్యని నిర్ణయించారు. భూమిమీది పదార్థం ఘన రూపంలో 400 - 500 కోట్ల సంవత్సరాలనుండీ అస్థిత్వంలో ఉన్నదని ఇటీవలి పరిశోధనలు వెలువర్చిన సమాచారం వల్ల తేలుతున్నది. ఇప్పటివరకు కనుగొనబడిన అతి ప్రాచీన పుడి శిలయొక్క వయస్సు 850 కోట్ల సంవత్సరాలుగా నిర్ణయింపబడినది.

భూమిపై పర్వతాలు 16 దఫాలుగా యేర్పడ్డాయి ఒక్కొక్క దఫా ఏర్పడటానికి 20-60 కోట్ల సంవత్సరాలు పట్టింది. అన్నిటికంటే ఆఖరున ఏర్పడిన పర్వతాలలోనికి కార్పాతియా-క్రిమియా పర్వతశ్రేణులు ఇవి ఏర్పడటానికి 22 కోట్ల సంవత్సరాలు పట్టాయి.

ఇప్పటివరకు విజ్ఞానశాస్త్రవేత్తలు భూమి పైపొరలో కొద్దిలోతుకు సంబంధించినంతవరకే పరిశోధనలు జరుపగలిగారు. (టాస్)

కథానిక

లంచగొండి

శ్రీ బి. నాదమునిరాజు

ఉన్న రెండెకరాల వరి పొలమూ బి. ఏ. పట్టాకు అర్పితమైంది. తాతల నాటినుంచి అనుక్రమంగా వస్తున్న బంగారం లాంటి పొలం విలువ మందపాటి అరటాపు కాగితం! అంతే! లేదు, కాకు అంటే పేరుకు తర్వాత రెండక్షరాల హోదా ఒకటి లభ్యమైంది. ఆ రెండక్షరాలు అజాగళ స్తనంలా అందమైందేకావచ్చు నేమో. కానీ నా విషయంలో ప్రయోజనకరమైందేమీకాదు. ఉద్యోగపు వేటలో అసంఖ్యాకులైన తోటి నిరుద్యోగుల పరసన భీకర సంగ్రామంలో సామూహికంగాపోరాడే సైనికుల్లో ఒక్కడినా పోరాడాను! కానీ ప్రయోజనం కనుపించిందిగాదు. నాన్న ప్రాభవంతో పాఠ్యాయుడు. మరి రెండేళ్ళలో రిటైరవుతాడు.

పెళ్లికెదిగిన చెల్లి, అమ్మ, నాన్నలు నా ఉద్యోగం కోసం అర్జీలు లెక్కలేనంతమంది దేముళ్ళకు మ్రొక్కుకోవడం పరిపాటయింది!

పట్టా తీసుకున్న తరువాత, ఒక్క క్యాలెండరు మిగిసే సరికల్లా, "అగ్రతకు తగ్గ ఉద్యోగం" అనే మెట్టుపై నుంచి క్రిందికి దిగజారాను. ఉద్యోగం అది ఎలాంటిదైనా అత్యవసరం—రేపటేళ్ళనాడు కాలేజీలో చదువుతూ ఆపామాషీగా సర్వీస్కమిషన్ పరీక్షకు కూర్చునివున్న నాకు ఆసంగతే గుర్తు లేదు! అవును! ఎలా వుంటుంది. రేపటేళ్లు గడచినా ఫలితం తెలియనప్పుడు, అది స్మృతిపథంలో నుంచి మరుగున పడటం అత్యంత సహజమేకదూ! కానీ..... ... ఆశించినట్టు అనుకోకుండా ఒక సుప్రభాతాన దాని ధర్మమా యని రెవిన్యూ డిపార్టుమెంటులో నేనొక లోయర్ డివిజన్ గుమాస్తానై కూర్చున్నాను. ఎదారిలో పయనిస్తూ సాలంత పీడుచగట్టుకపోయిన పాంథునికి ఒయాసిస్సు కనుపించినట్టుంది! అదే ఉద్యోగమే గతి యేడాది లభించివుంటే శాలదన్నే వాణ్ణి!

ఉద్యోగంలో ప్రవేశించాను. తాలూకాఫీసు ఒక అరణ్యాలాగుంది. జీవకళ యేకోశాన కనుపించకుండా ఆఫీసుఫైళ్ళ మధ్య నిస్సత్తుగా కూర్చున్న గుమాస్తాలు వింత మృగాల్లా అగుపించారు. మరికొద్ది రోజులకు యీ మందలో పడి నేను యిలానే తయారవుతానా అనే భావన హృదిలోకి వచ్చి ఒక్కక్షణం పాటు మేనుకంపించినా, పాపం చేసిన వాడిలా కుంచించుకపోయేట్టు చేసే నిరుద్యోగి బాధా, అమ్మా నాన్నల విచారవదనాలు, పెళ్ళికెదిగిన చెల్లాయి దీనదృక్కులూ గుర్తులోకొచ్చి ఆ భావనను త్రోసిరాజన్నాయి

అలవాట్లకు మారుపేరు జీవితం! విశాలమైన శుచ్చిక బయళ్ళలో విచ్చలవిడిగా విహరించే యెద్దును తెచ్చి గానుగకు కడితే అది ఖుదటి రెండురోజులు వుక్కిరిబిక్కిరవుతుంది. కానీ మూడోనాటనుంచి ఆ జీవితానికి అలవడి పోతుంది. నేనూ అంతే! చీపాట్లు లేకుండా పనిని సక్రమంగా నిర్వర్తించటం తక్కావీబుశాలలో, బావులసబ్సిడీలో వచ్చి పనిని ముగించుకొని పోయే పెద్దరైతులు చేయి విదిలిస్తే ఆ నాలుగయిదు రూపాయల మొత్తాన్ని మహదానందంతో స్వీకరించటం అలవర్చుకున్నాను. పేస్నీళ్ళకు చన్నీళ్ళు తోడన్నట్టు గొర్రెతోకలాంటి జీతానికే తోడు మడిగట్టుకుంటే మన పని అయినట్టే అనే తోటి సోదరుల మాటలకు వత్తాసు యిస్తుండేవాణ్ణి కూడానూ. తాసీల్దార్ గారి మొదలు ప్యూనులవరకు వారి వారి విలువల్నిబట్టి మామూళ్ళు దండుతూంటేవి. నూర్యోదయం సూర్యాస్తమయాలెంత సహజమో ఇది అంతేనని మేమందరమ భావిస్తూ వుండేవాళ్ళము! కానీ... అంత ఆఫీసులోనూ ఒక్కరు, అవును ఒక్కరంటే ఒక్కరే అందుకు భిన్నంగా స్థుందే వారు. వారంతట వారరైనా యివ్వబోయిన చిరునవ్వుతో నిరాకరించేవాడు సూర్యనారాయణ. కనీసం కాఫీయైనా పుచ్చుకోనే వాడు గాడు! సూర్యనారాయణ నా ఎదురుగుండానే కూర్చునేవాడు పెద్ద వయసయిన వాడేంగాదు. నాకంటే రెండు మూడేళ్ళు పెద్దవాడై వుండొచ్చు! ఎలాచూచినా ముప్ఫయ్ యేళ్ళకు మించిందని అతని వయస్సు. సన్నగా పొడుగ్గా - చామనచాయే యైనా కొనదేరిన నాసికాగ్రముతో, చురుకైన కళ్ళతో ఆకర్షణీయంగా అగుపించేవాడు. చాల మితభాషి! అనవసరంగా పల్లెత్తి మాటాడడు. పనిపత్తిడి మరచిపోయి కృత్రిమానందాన్ని కాగలించుకొనేందుకు మే మప్పుడప్పుడు ఛలోక్తులువిసురుకుంటుంటే అతడుమౌనంగా చిరునవ్వులు చిందించేవాడు. సూర్యనారాయణ లేనప్పుడు స్టాఫ్ లో నిమిగతా వారమంతా అతన్ని గురించి యోగతాళిగా మాట్లాడుకుంటూ బ్రతకనేర్చని వాడని జాలి తలచే వాళ్ళం కూడానూ.

ఒకటి, రెండు మాసాలు గడచిపోయినవి. ఇరుకు గదిలో ఆకలుంటూ పనార్లు చేస్తున్నట్లు జీవితం వుత్సాహరహితంగా కొనసాగిపోతూంది.

అదొక శలవురోజు. ఆఫీసులో తన గనిపని వున్నా యనసేమి బాగోలేక అటువైపుకు కూడ పోలేదు. సాయంకాలం ఒంటరిగా నది గట్టుకేసి వాహ్యాళికెళ్ళాను. వర్షాకాలం కాబట్టి నది నిండా నీరు పురికలుకేస్తూ ప్రవహిస్తోంది. సాయంత్ర సమయపు అస్తమంగత అరుణ కిరణాలు ప్రవాహజలాల మీదపడి వింతగా మెరవిపోతున్నవి. నీటిలోన పక్షులకూ జీతాలు మందంగా వినిపించే పట్టణ కలకలమూ అన్నీ కలసి వింతగా వినిపిస్తోంటే ఒక యిసుక గట్టున కూర్చుని ప్రకృతిలో లీనమైపోయాను. ఇహ లోకానికి సంబంధించిన అన్ని బాధలనుంచి మైమరపింప జేసి, ప్రకృతిమాతి నన్ను తన ఒడిలోకి లాక్కుని విచ్చి కొట్టినట్లు కూర్చోబెట్టింది.

"గుడ్ ఈవెనింగ్!"

హఠాత్తుగా తలెత్తి చూశాను. నా యెదురుగా సూర్యనారాయణ నిలుచుని వున్నాడు. అతని ముఖంలో చిరునవ్వు వింతగా మెరసిపోతూంది. పరామర్శల అనంతరం యిద్దరం చాలసేపుమౌనంగా కూర్చున్నాం. ఛాయానాథుడు తన ప్రేయసీ ఒడిలోకి చేరుకున్నాడు. చీకటి తెర కప్పుతోంది

"మీకు గుమాస్తాగిరిలోనే వుండదలచుకున్నారా!"

ఉన్నట్టుండి హఠాత్తుగా ప్రశ్నిం

(మిగతా 10వ పేజీలో)



కలువ రేకుల్లా విప్పారిన కాటుక కళ్లతో ఆమె అలాగే ఒయ్యారంగా నిలబడి ఓరచూపు చూస్తూ అంతులేని ఆనందంతో పొంగిపోయింది. స్త్రీ సహజమైన సిగ్గు చిహ్నాలు ఆమె కనుచూపుల్లోనే కన్పించాయి. ఆనాడే తాంబూలాలు పుచ్చుకున్నారు. వివాహంతో వినూత్న ప్రపంచంలో అడుగుపెడుతుంది ఆమె.

ఆమె వివాహానికి తలిదండ్రులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఖర్చుల బాదలేదు. అందుకొరకు వివాహ ఎండోమెంటు పథకాను యిదివర

వివిధ రాష్ట్రాలలో అమలు జరిగిన, జరుగుతున్న భూసంస్కరణల తీరు

ఆంధ్రప్రాంతంలో జమీందారీ భూములను ఈనాంఎస్టేట్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. మైనర్ ఈనాములను రైత్వారీ పట్టాలుగా మార్చేందుకు చర్యలు తీసుకున్నది.

తెలంగాణా ప్రాంతంలో జాగీర్లు ప్రభుత్వం స్వాధీనం చేసుకోబడ్డాయి, ఇనాం రద్దు బిల్లు చట్టమయింది. అయితే ఇది ఇంకా అమలు జరగవలసి ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో కౌలుసంస్కరణ

ఆంధ్ర ప్రాంతంలో కౌలుదార్లుగా వున్న వారికి కౌలు గడువు కనీసం మూడేండ్లు ఉండాలని 1956 జూన్ 1 న నిర్ణయించబడ్డది. పిమ్మట ఈ గడువును రెండేండ్లు పెంచారు. 1956 జూన్ 1 తర్వాత భూములను కౌలుకు తీసుకున్న వారికి ఆరేండ్లకనీస కౌలుగడువు కల్పించబడ్డది. ప్రభుత్వ నీటి వనరులకింద సాగయ్యే భూములలో కౌలు మొత్తం పంటలో నూటికి 50 వంతులకు మించకూడదు. మెట్ట భూములలో 45 శాతానికి, కనీలనీటి వనరులు మాత్రంగల భూములలో 28½ శాతానికి కౌలు మించకూడదని నిర్ణయించబడ్డది.

తెలంగాణా ప్రాంతంలో మూడు కుటుంబ కమతాలకుమించని భూమిని భూహామందులు స్వంతసేద్యానికి తిరిగి స్వాధీనపరచుకునే హక్కుంది. ఈ హక్కుకింద కౌలుదార్లకు భూములపైగల సాగుహక్కు స్థిరపరచబడింది. ఒక కుటుంబ కమతం భూమితో అందులో కనీసభాగాన్నో కలిగి ఉండేందుకు కౌలుదారుకు సాధారణంగా హక్కుంది. 1959 ఫిబ్రవరి 4 వ తేదీలోగానే భూ హామందులు, భూములను స్వంతసేద్యానికి తిరిగి తీసుకునే హక్కును వినియోగించుకోవాలని నిర్దేశించబడ్డది. తిరిగి స్వాధీనం చేసుకోవలసిన లేని భూములలోని రక్షితకౌలుదార్లు ఒక కుటుంబకమతం, భూమిని కొనుక్కునే హక్కున్నది. అయితే ఇలా కొనుక్కోవటం ద్వారా, భూహామందు భూమి, రెండు కుటుంబకమతాలకు తక్కువ కారాదు. ప్రభుత్వం భూమి హక్కును ప్రకటనద్వారా మార్పు చేయవచ్చును. తెలంగాణా ప్రాంతంలో కౌలురేటు, మొత్తం పంటలో ఆయా భూముల సారాన్ని బట్టి, నాలుగో వంతు లేక అయిదోవంతుకు ఎక్కువగా కొని, భూమిశిస్తుకు 8 రెట్లు, లేక 5 రెట్లకు మించిగాని ఉండరాదు.

రాష్ట్రమంతటా ఒకేరకమైన కౌలు దారీ శాసనానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ బిల్లు ప్రస్తుతం సెలెక్టు కమిటీ పరిశీలనలో ఉంది. తెలంగాణా ప్రాంతంలోని భూములకు వర్తించే హైద్రాబాద్ కౌలుదారీ వ్యవసాయ భూముల చట్టంలోనే ఈ కొత్త శాసనంకూడా రూపొందించబడుతున్నది.

కమతాలకు పరిమితి విధిస్తూ శాసనం చేయబడ్డది. ప్రస్తుతమున్న భూములైతే 27 ఎకరాలు, 372 ఎకరాలమధ్య, భవిష్యత్తులో సంపాదించుకునే భూములయితే 18-216 ఎకరాలమధ్య గరిష్ట పరిమితి విధించబడ్డది.

తెలంగాణాలో 3 లక్షల 80 వేల ఎకరాలమేరకు కమతాల ఏకీకరణ జరిగింది. ఆంధ్ర ప్రాంతంలో శాసనం చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

అస్సాం

అస్సాంలోనిగోల్పారాలో దళారీల హక్కులన్నిటినీ ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని కార్యక్రమం పూర్తి అయింది. కరీంగంజ్ సబ్‌డివిజన్‌లో ఈ పని జరుగుతున్నది.

88¾ ఎకరాల వరకు భూస్వామి స్వంత సేద్యం కొరకు భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవచ్చునే మరతుకులోబడి కౌలుదారుకు భూమిపై సాగు హక్కు స్థిరపరచబడింది.

ప్రత్యామ్నాయ భూవసతి కల్పించబడేరకు, కౌలుదారు కనీసం 8¾ ఎకరాల భూమి కలిగి ఉండవచ్చునని నిర్ణయించబడ్డది. వాటిలో పాలు మొత్తం పంటలో నాలుగోవంతుకు, లేక అయిదోవంతుకు మించరాదు. ధనరూపంలోఅయితే భూస్వామిప్రభుత్వానికి చెల్లించే శిస్తులు 50 లేక నూరు శాతానికి మించరాదు.

కమతాలకు గరిష్టపరిమితి విధించే శాసనాలు చేయబడ్డవి. 50 ఎకరాలు కౌలు భూములవిషయమై మరికొన్ని నిబంధనలనుచేసే బిల్లు ఒకటి ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ పరిశీలనలో వుంది.

కమతాలకు గరిష్ట పరిమితి విధించే బిల్లు ఒకటి ప్రస్తుతం సెలెక్టుకమిటీ పరిశీలనలో వుంది. ఈ బిల్లు 30 నుండి 90 ఎకరాలవరకు గరిష్ట పరిమితిని విధించాలని సూచిస్తుంది.

12 వేల ఎకరాల భూమిలో కమతాల ఏకీకరణ కార్యక్రమం పూర్తి అయింది. 1 లక్షా 50 వేల ఎకరాలలో ఈ కార్యక్రమం కొనసాగుతున్నది.

గుజరాత్

కొన్ని ఈనాములు మినహా, మిగతా రాష్ట్రమంతటా రైత్వారీ పద్ధతి ప్రవేశపెట్టబడ్డది.

కౌలుచేసుకునే భూమి, సగంలో భూమిని స్వంత సేద్యానికి అవసరమనుకుంటే భూస్వామి తీసుకోవచ్చు కౌలుదారుకి మిగతా సగం భూమిని కలిగిఉండే హక్కు సాధారణంగా ఉన్నది. భూస్వామి తిరిగి తీసుకోవీలులేని భూములు యాజమాన్యం కౌలుదార్లకు సంక్రమించినట్లుగానే భావించబడుతుంది.

కచ్ ప్రాంతంలో భూపంబంధాలు హైద్రాబాద్‌లో వలెనే ఉన్నవి. కౌలు రేట్లు, మొత్తం పంటలో ఆరో వంతు లేక భూమి శిస్తులు 8 లేక 5 వంతులను మించి ఉండకూడదు.

భవిష్యత్తులో సంపాదించుకునే భూముల విషయంలో 12 నుండి 185 ఎకరాలకు మించకుండా కమతాలుండాలని నిర్ణయించబడ్డది. ప్రస్తుతమున్న భూములకు 14-182ఎకరాలకు మించకుండా పరిమితి ఏర్పరచబడ్డది.

1960 మార్చి 3 నాటికి 6 లక్షల ఎకరాలలో కమతాల ఏకీకరణ పూర్తి అయింది. 6 లక్షల 70వేల ఎకరాలలో ఏకీకరణ కార్యక్రమం సాగుతున్నది

జమ్మూ, కాశ్మీర్

రెండు మొదటి 6 ఎకరాలవరకు భూస్వామి స్వంతసేద్యానికి భూమి కలిగి ఉండవచ్చునే మరతుకులోబడి, భూమిని దున్నుకునే కౌలుదార్లకు, పాలికాపులకు భూములపై సాగు హక్కును కేవల వ్యవసాయ సంస్కరణల బిల్లు స్థిరపరచింది.

రెండుపంటలు పండే భూమివితే అయిదు ఎకరాలుగాని, లేక అందుకు సమానమైన భూమినిగాని, భూస్వాములు స్వంతసేద్యానికై తిరిగి స్వాధీనం చేసుకోవచ్చు. ఇదివరకే పరిమితిని మించిన భూమి కలిగి ఉన్నవారు మాత్రం, అదనపు భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు లేదు. రెండుపంటలు పండే పదెకరాలలోపు భూమిని, అయిదెకరాలలోపు భూమిని స్వంత సేద్యానికి కలిగిఉండే చిన్న భూస్వాములకు ప్రత్యేక సౌకర్యాలు కలిగించబడ్డాయి. ఇతర భూస్వాములు పాలికాపులనుండి మాత్రమే భూములను స్వాధీనంచేసుకోవచ్చు. కొచ్చిన్, కులబారు ప్రాంతాలలో కౌలుదార్లు ఇంత కు పూర్వమే భూమిపై పూర్తి సాగు హక్కును కలిగి ఉన్నారు. ఆ ప్రాంతాలలో భూస్వాములు భూములను తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన తేదీ నుండి, భూస్వామి తిరిగి స్వాధీనం చేసుకోవీలులేని భూముల యాజమాన్యం హక్కు కౌలుదార్లకే సంక్రమిస్తుంది.

15 నుండి 87½ ఎకరాలవరకు ప్రస్తుత కమతాలపైన, ఇకముందు వాడుకునే కమతాలపైన పరిమితి విధించబడ్డది. అవివాహితుడైన మేజరు ఇకముందు ఈ పరిమితిలో సగం మాత్రమే కలిగి ఉండవచ్చు.

మధ్య ప్రదేశ్

మధ్యభారత్‌లోని ఈనాములు, ముగూఫీలు తప్ప, రాష్ట్రమంతటా దళారీలపద్ధతి రద్దుచేయబడ్డది. ఇందుకు గాను శాసనాలు చేయబడ్డవి.

కౌలుదారు ఎంతకాలంనుంచి సాగు చేసుకుంటున్నాడనే అంశంపై ఆధారపడి, 10 నుండి 25 ఎకరాల కమతానికు కౌలుదారుకు వదలి, మిగతాది భూస్వామి స్వంతసాగుకు స్వాధీనం చేసుకోవచ్చు. ఈ మరతుకు లోబడి కౌలుదార్లకు, స్థిరపరచబడ్డది. భూస్వామి 25 ఎకరాలవరకు భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవచ్చు. తిరిగి స్వాధీనం చేసుకోవీలులేని భూములలో కౌలుదారుకు యాజమాన్యం హక్కు మార్పుచేయటానికి కూడా వీలుంది. కౌలురేటు ప్రభుత్వానికి చెల్లించే శిస్తుకు రెండువంతుల నాలుగు రెట్లకు మించకూడదు.

30 స్టాండర్డ్ ఎకరాలను భూములకు గరిష్ట పరిమితిగా నిర్ణయిస్తూ శాసనం చేయబడ్డది. మధ్యప్రదేశ్ ప్రాంతంలో 84 లక్షల 48 వేల ఎకరాల భూములలో కమతాల ఏకీకరణపూర్తిఅయింది. 2 లక్షల 50 వేల ఎకరాలలో ఈకార్యక్రమం సాగుతున్నది.

మద్రాసు

1936 దరిమిలా ఈనాములు, మైనర్ ఈనాములు మినహా, మిగతా దళారీలందరూ రద్దుచేయబడ్డారు.

1955 నుండి కౌలుదార్లకు తొలగించకుండా తాత్కాలిక రక్షణ కలిగించబడ్డది. ఇరిగేషన్ సౌకర్యాలున్న భూములలో మొత్తం పంటలో 40 శాతం, కట్ట ఇరిగేషన్ భూము

(మిగతా 9 వ పేజీలో)

మా మిడిహాయిలకోసం



కళ - విజయవాడ-2

సింగరేణి సిరిసంపదలు

(2 వ పేజీ తరువాయి)

సింగరేణి బొగ్గుగనులు అదనంగా 36 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలన్నమాట. 18 వేల కార్మికులగంతో, 8 గనులలో 70 వేల జనాభాగల కొత్తగూడెం ఇప్పుడు సంవత్సరానికి 12 లక్షల టన్నుల బొగ్గును ఇస్తున్నది. తృతీయ ప్రణాళికాంతంనాటికి అదనంగా పెంచవలసిన 36లక్షల టన్నులబొగ్గుసాధించబడాలంటే, కొత్తగూడెంలాంటి మరి పట్టణాలు మరికో మూడు నిర్మించబడాలని తేలుతున్నది. నిర్మించడమంటే పట్నాలు నిర్మించడమని అర్థంకాదు. విస్తరణ పథకాలు ఎంత శీఘ్రగతిని సాగించి సాధించాలో తెలియజేయడానికే పై విధంగా తెలియజేశాను. వాస్తవానికి బొగ్గు త్రవ్వకాలు శీఘ్రగతిని సాగితేకొలదీ, కార్మికవాడలు కూడా వాటంతటనే లేస్తుంటాయి.

ఏ పరిశ్రమ అయినా పురోగమించాలంటే సాధారణంగా అందులో పనిచేసే కార్మికులయొక్క సంక్షేమాన్ని గురించి ఎవరూ విస్మరింపరాదు. అందులోనూ ముఖ్యంగా గాఢాంధకారంలో, భూగర్భంలో, ప్రకృతివిరుద్ధ శక్తుల మధ్య పనిచేసే గని కార్మికుల విషయంలో అశ్రద్ధ ఎంత మాత్రం పనికిరాదు. గత రెండు సంవత్సరాలుగా 6132 గృహాలు కార్మికులకోసం నిర్మింపబడుతున్నాయి. 118 57 లక్షల రూపాయల ఖర్చుతో కూడుకొన్న ఈ గృహనిర్మాణం ఈ సంవత్సరాంతంనాటికి పూర్తవుతుందని అంచనా. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కాలరీస్‌లో 3,246 గృహాలు, తాండూరు కాలరీలలో 1,950 గృహాలు, రామగుండం కాలరీలలో 800 గృహాలు, ఎల్లందు కాలరీలలో 186 గృహాలు నిర్మించబడుతున్నాయి. ఇవికాక ఇదివరకే నిర్మించబడిఉన్న కార్మిక గృహాలు కొన్నివేలు ఉన్నాయి.

ఈ కాలరీలలోని ఒక సామాన్య కార్మికుని సెలవరి కనీస వేతనం పోనస్తో కలుపుకొని 88 02 రూపాయలు. ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ సౌకర్యాలు కలుగచేయబడ్డాయి. గని ప్రమాదాలలో అంగవైకల్యం పొందినవారికి, చనిపోయినవారికి నష్టపరిహారం దొరుకుతుంది. ఉచితవైద్య సౌలభ్యాలు కలుగచేయడం కోసం కంపెనీ కొత్తగూడెంలో 220 పరుపులుగల ఒక పెద్దఆసుపత్రిని, బెల్లంపల్లిలో 100 పరుపులుగల ఇంకో ఆసుపత్రిని, ఎల్లందులో 9 పరుపులుగల మరో ఆసుపత్రిని కట్టించింది. ఈ దవాఖానాలలో ఆధునిక శస్త్రచికిత్సా పరికరాలు, లేబరేటరీలు, స్క్రీనింగ్ ఎక్స్‌రే యంత్రాలు మొదలైనవన్నీ ఉన్నాయి. వినోదానికి సంక్షేమ కేంద్రాలు, కేయోజన విద్యా కేంద్రాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నడుపుకోడానికి నాటకశాలలు, స్వల్ప ఖరీదులలో తినబండారాలు, తేనీరు సరఫరా చేసేందుకు క్యాంటీన్లు, స్నానాలశాలలు, పిల్లలక్రీడాస్థలి, సహకార సంఘాలు, క్లబ్బులు మొదలైనవి సౌలభ్యాలు సమకూర్చబడ్డాయి.

ప్రతి సంవత్సరం ఆరోగ్యవారోత్సవాలు, సాంవత్సరిక క్రీడా పోటీలు జరుపబడుతుంటాయి.

సింగరేణి సంపదలన్నీ ఆంధ్రుల సిరిసంపదలు. పరిశ్రమలు బొత్తిగాలేని ఆంధ్రప్రదేశ్‌లో సింగరేణి బొగ్గు పరిశ్రమ అంతటి పెద్దపరిశ్రమ ఇంకొకటి లేదు. అందువల్లనే ఈపరిశ్రమ కెలుగు జాతికి గర్వకారణమైనటువంటిది.

లంచగొండితనం

[6 వ పేజీ తరువాయి]

చిన సూర్యనారాయణ ప్రశ్న నన్ను కొద్దిగా ఆశ్చర్యపరచింది. కలత్తి అతని వైపు పరికించగా చూచి యేదో అనబోయేలోగా అతనే అన్నాడు.

"చూడండి! మేము స్కూల్ ఫైనల్ గాళ్ళం! అందులోను పెళ్ళి పెటాకులు అన్నీ ముగిసిపోయాయి. మాకు సరోగ్యంతరం లేదు. డిగ్రీవుండి మీరు యీ నిష్ప్రయోజనమైన వుద్యోగాన్ని అంటిపెట్టుకోవటంలో అర్థంలేదు."

సూర్యనారాయణ మాటలు నాకు వింతగా విన్పించినవి. నిరుద్యోగపిళాచి విద్యావంతులైన యువకుల్ని కనిలా పట్టిన యీ రోజుల్లో గనకనుకుంటుంటే చేతికి దొరికిన వుద్యోగం వదలటంలో మంటున్నాడా యీ ప్రబుద్ధుడని మనసుకుతోచి "అయితే! రాజీనామా యివ్వండి మరి;" నెమ్మదిగా నే ప్రశ్నించినా నా మాటలు నాకే కటువుగా విన్పించినవి.

సూర్యనారాయణచిన్నగానవ్వాడు. అతని నవ్వు నా భావాన్ని ప్రతిధ్వనింపజేసినట్లుగా ధ్వనించింది. "ఉద్యోగాన్ని వదులేంటంటే వదిలేయటం నిజానికు నేను మిత్రుల్ని కోరేది. డిగ్రీ చేతిలో వుంది. త్రయిలేటు గా ఎల్.ఎల్.బి. చదవండి. లా పట్టా చేతిలోపట్టి ప్రాక్టీస్ పెడితే సెలకు యేడాదిలో కేసులొచ్చినా ఈ జీవనానికి రెండుమూడు రెట్లు గిట్టుతుంది. కావాలంటే మొన్న నే పాసయిన నా మిత్రుడొకడున్నాడు. బుక్స్ కూడ మీరు కొనవలసిన అవసరం లేదు. నేను తెప్పించి యిస్తాగలవు" తాపీగా చెప్పాడు సూర్యనారాయణ. తొందరపడి నేనుగా అర్థం చేసుకున్నందుకు నాలో నేనే సిగ్గుపడ్డాను. అందుకోసమే పాపప్రక్షాళనంకోసం అతన్ని క్షమించి పనికూడ కోరాను. సూర్యనారాయణ కోసారి చిరునవ్వు చిందించి "చీకటి పడింది! పోదాం పదండి!" అన్నాడు.

యిద్దరమూ నడుస్తున్నాము. దారిలో సూర్యనారాయణే తిరిగి అన్నాడు "ఎలాగో చిన్న విషయం! మీర్యక్తిగత విషయాల్లో జోక్యంకల్గించుకుంటున్నానని భావించ మాకండి. మీలాంటి వారికి ప్రయత్నిస్తే ఉజ్వల భవిష్యత్తు చేతికందే దూరంలోవుంది. అలాంటపుడు మామూలుగా అందరిలాగా చిన్నచిన్న మామూలు కృతుకు ఆశ పడకండి. దాన్ని నువు యేపేరు పెట్టి పిలిచేనా అది పిచ్చి లంచగొండితనమే! మద్యపానంలా అలవడితే సరి మానుట కష్టం. రైతులు మనకిచ్చే ఆకొద్ది మొత్తాల వెనుక యెన్ని విపరీతాన్వయములుంటవో ఆలోచించండి!" చాలా సున్నితంగా చెప్పాడు సూర్యనారాయణ.

అతని బహిరంగ రహస్యమే యైనా సూర్యనారాయణ అలా చెబుతుంటే యెవరికి తెలియని నా దొంగతనం బయటపడ్డట్టుగానూ, నేనే దొంగతనం నట్లు ఫీలయ్యాను. ఊరికట్టడానికంటే పరేం చేయలేకపోయాను. రెండు రోడ్డు కూడలిలో సూర్యంతో కలవు పుచ్చుకుని బయలుగా యింటికేసి వెళ్ళాను.

ఆ రాత్రంతా నాకెందుకో నిద్ర పట్టింది కాదు. జీవితంలో ఏదొక్కచిన్న సంఘటనో, లేక ఏదొక్కవ్యక్తో ఇట్టేనన జీవితగతిని మార్చటం తిరుచుజరుగుతూవుంటుంది. మొదటి ఒకటి రెండేళ్ళలోను నాకూ సూర్యనారాయణకూ మధ్య వుత్తర ప్రత్యుత్తరాలు జరిగినా తర్వాతి హటాత్తుగా ఆగిపోయినవి. దానికి కారణమంటూ ఒకటి లేదు. కానీ, కాలం తన కడుపులో కొన్ని అమూల్యమైన విషయాల్నికూడ దాచుకొనగల దనేందుకిది నిదర్శనము మాత్రమే.

మా గురుగారి పలుకు బడో, లేక నా వ్యక్తిత్వమో — యేదో యితి మిద్దంగా నేనుచెప్పలేను. నేనిప్పుడు ముసలివ్ మేజిస్ట్రేటును. న్యాయాధికారిగా నా విధుల్ని సక్రమంగా నిర్వర్తిస్తున్నానంటే అందుకు కారణం ఒక రకంగా సూర్యనారాయణే! ఆనాటిసాయంకాలం, ఒడ్డులు బాసీపారే నదికట్టున నిద్రపోతున్న నాలోని చైతన్యాన్ని తట్టి లేపాడు సూర్యనారాయణశరీరవాణివాక్కులూ అతని పలుకు లెప్పుడూ నా హృదిలో మారుమ్రోగుతుండేవి. నావుద్యోగధర్మ నిర్వహణలో, బక్షపాతంగా నవ్వుకూ ఎదురొచ్చి నన్ను బట్టలో పేరూలనే బంధుత్వము, కులమనే మమకారాలు, లంచాలు వీటన్నిటినీ జయించగలిగానంటే అందుకు కారణము సూర్యనారాయణే! రోజు కొక్కసారైనా అతడు నా హృదిలో మెదలుతూండేవాడు; అతని దరహాసవదనము నా కళ్ళెదుటగుండా కనిపించినట్లే వుండేది. మేజిస్ట్రేటుగా యే నేరాలయినా దయాదృష్టితో చూడగలిగేవాణ్ణి కానీ లంచగొండితనానికి సంబంధించిన నేరాలను సహించగలిగేవాడిని కాను. న్యాయాధికారిగా చట్టం అంగీకరించే అతి కఠిన శిక్షను నిర్దాక్షిణ్యంగా విధించేవాణ్ణి. అందుచే నా జూనియర్ డిక్షన్‌లో నేను చండశాసనుడ్నని పేరు గాంచాను. ప్రజల మెప్పులు నే నాశించను. నాయనేనాకు అంతరాత్మ. యెవరికైనా నేనెందుకు భయపడాలి?

ఆదివగ కోర్టు కిటకిట లాడుతోంది. క్రిమినల్ కేసులు, సివిల్ వ్యాజ్యాలు హియరింగ్ బుక్కునిండుగావున్నాయి. గతరాత్రే తనింటిపద్ద ముఖ్యమైన కేసు వైళ్ళేళ్ళు చూచి వున్నాడను. అందులో ముఖ్యంగా తన్నాకర్షించింది ఒక లంచగొండి తనపు కేసు. రెవిన్యూ డిపార్ట్‌మెంటులోని గుమాస్తా తనకు యాభై రూపాయిలిస్తేనే గానీ, తక్కా బిళుణంకోసం పెట్టిన దరఖాస్తును పై అధికారికి పంపనని మొండికేసి కూచున్నాడు. దరఖాస్తుదారు ఒక సద్ధర్మతరకతి రైతు, విద్యావంతుడు. పోలీసులకీ విషయం తెల్పాడు. సర్కిల్ యిన్‌స్పెక్టర్ కరన్సీనోట్ల మీద గుర్తులుపెట్టి ఆ రైతు తోపంపాడు. వల పరిగా పారింది. పిట్ట దొరికింది. నేరస్థుణ్ణి కస్టడీలోకి తీసుకున్నారు. అపరాధి నేరాన్ని అంగీకరించాడుకూడా. తనుకేసు పైలుచూచి మండిపడ్డాడు! "కెవవలు" గట్టిగా విసుక్కున్నాడు. ఇద్యోఅంటులాడంలా తయారయింది. దేశాన్ని పురోగమనం వైపు నడిపించ వలసిన విద్యావంతులే యిలా తయారవుతే దేశానికి పట్టేగతేమిటంటూ తీవ్రంగా బాధపడ్డాడు. సంఘ వినాశకుల జాతికి చెందిన యితగాణ్ణి గట్టిగా శిక్షించాలని నిశ్చయించుకునే వున్నాడు. బెంచి క్లర్క్ కేసు నెంబర్ చదివాడు. ఇద్దరు పోలీసులమధ్య అపరాధి కోర్టులోకి వచ్చాడు. అతని వైపుకు చూచేందుకు కూడ మనస్కరించలేదు తనకు. ముద్దాయి వాఙ్మూలము తీసుకునేందుకు ప్రారంభించాడు తను. తలెత్తి అపరాధరంక చూడకుండానే.

"నీపేరు?" ప్రశ్నించారు.

"సూర్యనారాయణ!" నెమ్మదిగా, గంభీరంగా జవాబు విన్పించింది. పరిగ్గా నెత్తిమీద పిడుగుపడ్డట్టు విన్పాలు డయ్యాడు తను. అవును. ఆ పేరుగల వారెందరైన వుండవచ్చు! కానీ కంఠస్వరం అదే! గాఢసుషుప్తిలో నున్న వ్యక్తు లెట్టిలేపినా తనాంతస్వరాన్ని గుర్తించగలము. తల దించుకున్నతను ధైర్యంగా తలెత్తలేకపోయాడు. శిరసెత్తి ఎదురుగుండా చూస్తే....ఆ దృశ్యం వూహలోనే భయంకరంగా వున్నట్టుంది.

కోర్టంతా నిశ్శబ్దంగా వుంది.

గడియారం చేసే టకటక ధ్వనులు మాత్రం లయపూర్వకంగా విపిస్తున్నవి.

మేజిస్ట్రేట్ మౌనాన్ని గమనించిన బెంచి గుమాస్తా ఆశ్చర్యంగా తన వైపుచూస్తూ నిలుచున్నాడు.

తన తల తన కెదురుతిరుగుతోంది. అతి ప్రయత్నంతో మనసులో నేదేదో గొణుక్కుంటూ శిరస్సెత్తి ముద్దాయి వైపు చూచాడు. ఇది కల కాదుకదా! నందేహపడ్డాడు. తన కళ్లు నలుముకొని మరీ జూశాడు. కాదు, కలకాదు, పచ్చి సత్యార్థము! తన కళ్ళెదుటగుండా నిలుచున్నది సూర్యనారాయణే! అతనిలో వయసు పెరిగిన చిహ్నాలు తప్ప మరేమీ మార్పు కన్పించలేదు. ముఖాన అదే చిరుదరహాసము పిలిస్తే పలికేలా వుంది. భయంకరమైన వ్యక్తిగాలకుధ్యల్లోకజ్ఞానంలేని అమాయక బాలకునిలా నిలుచున్నాడు. తన తల గిరిగిరిపోతున్నట్టుంది. బాధ తన నరాల్ని తోడేస్తూన్నట్లుంది. భోరుమని యేడుస్తేను, "సూర్యం" అంటూ అతన్ని చిరయూరకాగిలించుకుంటేను తన కుశలమనం కలగవచ్చు, కానీ.....కానీ..... తనందుకు అన్న క్షుద్రుడు! న్యాయపీఠం మీద కూర్చుని వాత్ర మిత్రత్వాలు సుననంలోకి తెచ్చుకోవటం తప్పవ్యం కాని నేరం! తను న్యాయాధికారి! తన దృష్టిలో అందరూ సమానులే. నేరాన్ని కొలచేందుకు తీవ్రదగ్గర న్యాయశాస్త్రగ్రంథాలున్నవి. కాని హృదయం మాత్రం కాదు. అతిక్షణంమీద తన ముఖకవళికల్ని మార్చుకున్నాడు. శిలా విగ్రహంలా యే భావాలు కన్పించకుండా నిర్లిప్తంగా కూర్చుని ఆసనాయీతీగా అడిగే ప్రశ్నల్ని అడుగుతూ జవాబులు కాగితంమీద వ్రాస్తున్నాడు తను. సూర్యనారాయణ కూడ తన వైపే నిశ్చలంగా చూస్తున్నట్టున్నా తన నే నాడు యెరుగని వాడిలా ప్రవర్తిస్తూ యాంత్రికంగా జవాబిస్తున్నాడు.

తను నేరాన్ని చదివి "ఏమిటి నేరం చేశావా?" ప్రశ్నించాడు. జవాబిలా వస్తుందో తనలో తికమకపడ్డాడు. సూర్యనారాయణ కంఠం ఖంగుమంది. "అవును! నేరం చేశాను. పోలీసులకు దొరికింది యీ ఒక్కసారే! కానీ....నేను లంచగొండి వీలయినప్పుడల్లా లంచాలు తీస్తూనే యున్నాను. ఇది నేరం! అవును! ఇది నేరమని నాకు తెలుసు! కానీ... కానీ..," సూర్యనారాయణ కంఠం రుద్ధమైంది గొంతు నిండుగా కన్నీళ్ళు నట్టున్నవి.

తన పరిస్థితి సరిగా అలాగేవుంది. విసా యాంత్రికంగానే "కానీ ..... చెప్పండి!" అన్నాను.

"కానీ ....పరిస్థితుల్ని మైదుర్కోలేక పోయాను. చాలాకాలం క్రితం లంచగొండితనానికి సంబంధించిన నేరాలను సహించగలిగేవాడిని కాను. న్యాయాధికారిగా చట్టం అంగీకరించే అతి కఠిన శిక్షను నిర్దాక్షిణ్యంగా విధించేవాణ్ణి. అందుచే నా జూనియర్ డిక్షన్‌లో నేను చండశాసనుడ్నని పేరు గాంచాను. ప్రజల మెప్పులు నే నాశించను. నాయనేనాకు అంతరాత్మ. యెవరికైనా నేనెందుకు భయపడాలి?

ఆదివగ కోర్టు కిటకిట లాడుతోంది. క్రిమినల్ కేసులు, సివిల్ వ్యాజ్యాలు హియరింగ్ బుక్కునిండుగావున్నాయి. గతరాత్రే తనింటిపద్ద ముఖ్యమైన కేసు వైళ్ళేళ్ళు చూచి వున్నాడను. అందులో ముఖ్యంగా తన్నాకర్షించింది ఒక లంచగొండి తనపు కేసు. రెవిన్యూ డిపార్ట్‌మెంటులోని గుమాస్తా తనకు యాభై రూపాయిలిస్తేనే గానీ, తక్కా బిళుణంకోసం పెట్టిన దరఖాస్తును పై అధికారికి పంపనని మొండికేసి కూచున్నాడు. దరఖాస్తుదారు ఒక సద్ధర్మతరకతి రైతు, విద్యావంతుడు. పోలీసులకీ విషయం తెల్పాడు. సర్కిల్ యిన్‌స్పెక్టర్ కరన్సీనోట్ల మీద గుర్తులుపెట్టి ఆ రైతు తోపంపాడు. వల పరిగా పారింది. పిట్ట దొరికింది. నేరస్థుణ్ణి కస్టడీలోకి తీసుకున్నారు. అపరాధి నేరాన్ని అంగీకరించాడుకూడా. తనుకేసు పైలుచూచి మండిపడ్డాడు! "కెవవలు" గట్టిగా విసుక్కున్నాడు. ఇద్యోఅంటులాడంలా తయారయింది. దేశాన్ని పురోగమనం వైపు నడిపించ వలసిన విద్యావంతులే యిలా తయారవుతే దేశానికి పట్టేగతేమిటంటూ తీవ్రంగా బాధపడ్డాడు. సంఘ వినాశకుల జాతికి చెందిన యితగాణ్ణి గట్టిగా శిక్షించాలని నిశ్చయించుకునే వున్నాడు. బెంచి క్లర్క్ కేసు నెంబర్ చదివాడు. ఇద్దరు పోలీసులమధ్య అపరాధి కోర్టులోకి వచ్చాడు. అతని వైపుకు చూచేందుకు కూడ మనస్కరించలేదు తనకు. ముద్దాయి వాఙ్మూలము తీసుకునేందుకు ప్రారంభించాడు తను. తలెత్తి అపరాధరంక చూడకుండానే.

"నీపేరు?" ప్రశ్నించారు.

"సూర్యనారాయణ!" నెమ్మదిగా, గంభీరంగా జవాబు విన్పించింది. పరిగ్గా నెత్తిమీద పిడుగుపడ్డట్టు విన్పాలు డయ్యాడు తను. అవును. ఆ పేరుగల వారెందరైన వుండవచ్చు! కానీ కంఠస్వరం అదే! గాఢసుషుప్తిలో నున్న వ్యక్తు లెట్టిలేపినా తనాంతస్వరాన్ని గుర్తించగలము. తల దించుకున్నతను ధైర్యంగా తలెత్తలేకపోయాడు. శిరసెత్తి ఎదురుగుండా చూస్తే....ఆ దృశ్యం వూహలోనే భయంకరంగా వున్నట్టుంది.

కోర్టంతా నిశ్శబ్దంగా వుంది.

గడియారం చేసే టకటక ధ్వనులు మాత్రం లయపూర్వకంగా విపిస్తున్నవి.

మేజిస్ట్రేట్ మౌనాన్ని గమనించిన బెంచి గుమాస్తా ఆశ్చర్యంగా తన వైపుచూస్తూ నిలుచున్నాడు.

తన తల తన కెదురుతిరుగుతోంది. అతి ప్రయత్నంతో మనసులో నేదేదో గొణుక్కుంటూ శిరస్సెత్తి ముద్దాయి వైపు చూచాడు. ఇది కల కాదుకదా! నందేహపడ్డాడు. తన కళ్లు నలుముకొని మరీ జూశాడు. కాదు, కలకాదు, పచ్చి సత్యార్థము! తన కళ్ళెదుటగుండా నిలుచున్నది సూర్యనారాయణే! అతనిలో వయసు పెరిగిన చిహ్నాలు తప్ప మరేమీ మార్పు కన్పించలేదు. ముఖాన అదే చిరుదరహాసము పిలిస్తే పలికేలా వుంది. భయంకరమైన వ్యక్తిగాలకుధ్యల్లోకజ్ఞానంలేని అమాయక బాలకునిలా నిలుచున్నాడు. తన తల గిరిగిరిపోతున్నట్టుంది. బాధ తన నరాల్ని తోడేస్తూన్నట్లుంది. భోరుమని యేడుస్తేను, "సూర్యం" అంటూ అతన్ని చిరయూరకాగిలించుకుంటేను తన కుశలమనం కలగవచ్చు, కానీ.....కానీ..... తనందుకు అన్న క్షుద్రుడు! న్యాయపీఠం మీద కూర్చుని వాత్ర మిత్రత్వాలు సుననంలోకి తెచ్చుకోవటం తప్పవ్యం కాని నేరం! తను న్యాయాధికారి! తన దృష్టిలో అందరూ సమానులే. నేరాన్ని కొలచేందుకు తీవ్రదగ్గర న్యాయశాస్త్రగ్రంథాలున్నవి. కాని హృదయం మాత్రం కాదు. అతిక్షణంమీద తన ముఖకవళికల్ని మార్చుకున్నాడు. శిలా విగ్రహంలా యే భావాలు కన్పించకుండా నిర్లిప్తంగా కూర్చుని ఆసనాయీతీగా అడిగే ప్రశ్నల్ని అడుగుతూ జవాబులు కాగితంమీద వ్రాస్తున్నాడు తను. సూర్యనారాయణ కూడ తన వైపే నిశ్చలంగా చూస్తున్నట్టున్నా తన నే నాడు యెరుగని వాడిలా ప్రవర్తిస్తూ యాంత్రికంగా జవాబిస్తున్నాడు.

తను నేరాన్ని చదివి "ఏమిటి నేరం చేశావా?" ప్రశ్నించాడు. జవాబిలా వస్తుందో తనలో తికమకపడ్డాడు. సూర్యనారాయణ కంఠం ఖంగుమంది. "అవును! నేరం చేశాను. పోలీసులకు దొరికింది యీ ఒక్కసారే! కానీ....నేను లంచగొండి వీలయినప్పుడల్లా లంచాలు తీస్తూనే యున్నాను. ఇది నేరం! అవును! ఇది నేరమని నాకు తెలుసు! కానీ... కానీ..," సూర్యనారాయణ కంఠం రుద్ధమైంది గొంతు నిండుగా కన్నీళ్ళు నట్టున్నవ